కొత్తగా 'సోనాల' మండలం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆదిలాబాద్ జిల్లాలో సోనాలా మండలం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. పది గ్రామాలతో ఈ కొత్త మండలం ఏర్పాటు చేస్తున్నట్లు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ సోమవారం

17న పరేడ్ గ్రౌండ్‌లో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

- 16న హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశం
- ఐదు హామీల ప్రకటన
- రేపు హైదరాబాద్‌కు కెసి వేణుగోపాల్ రాక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ఎన్నికల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో టిపిసిసి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నది. కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలన్న పిసిసి విజ్ఞప్తిమేరకు ఎఐసిసి సోమవారం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో అందుకనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల సభను తలపించేలా ఏర్పాట్లు చేయడంతో అందుకు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించాలని భావిస్తోంది. ఈ ప్రతిష్టాత్మకమైన సమావేశాల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఈ నెల 6న ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ హైదరాబాద్‌కు రానున్నారు. సిడబ్ల్యుసిలోకి ఎక్కువ మంది సభ్యులను తీసుకుని విస్తృతపరించిన తర్వాత తొలి సమావేశాలు హైదరాబాద్‌లో జరగడం గమనార్హం. సమావేశంలో తాజా రాజకీయ పరిణామాలు, బిజెపి జమిలి ఎన్నికల ప్రస్తావనపై, ఇండియా కూటమి బలోపేతం, పార్లమెంటు ఎన్నికలు, ఐదు రాష్ట్రాల ఎన్నికలు తదితర అంశాలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 16న సిడబ్ల్యుసి సమావేశం, 17న సిడబ్ల్యుసి సభ్యులతోపాటు, అన్ని రాష్ట్రాల పార్టీ అధ్యక్షులు, సిఎల్‌పి నాయకులు, పార్లమెంటరీ పార్టీ నేతల సమావేశం జరగనుంది. అదే రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఇప్పటికే ఆ గ్రౌండ్‌ను రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం సోమవారం పరిశీలించింది. వేదికపై ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంకగాంధీతోపాటు పలువురు సీనియర్ నేతలు కూర్చొనున్నారు. తెలంగాణలో అమలు చేయబోయే ఐదు కీలకమైన హామీలను బహిరంగ సభలో ప్రకటించడం ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం పూరించనుంది. సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్ర విలీన దినోత్సవాన్ని జరుపుకుంటున్న నేపథ్యంలో ఈ సభకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. అందుకే భారీ సంఖ్యలో జన సమీకరణ చేయాలని పార్టీ నాయకులను ఎఐసిసి ఆదేశాల్చినట్టు తెలిసింది.

బిజెపి పతనం ప్రారంభమైంది : రేవంత్‌రెడ్డి

దేశంలో బిజెపి పతనం ప్రారంభమైందని టిపిసిసి అధ్యక్షులు, ఎంపి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లో జరగనున్న సిడబ్ల్యుసిలో ఇండియా కూటమి గెలుపొందడానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనుందని తెలిపారు. సిడబ్ల్యుసి సమావేశాలను హైదరాబాద్‌లో నిర్వహించాలంటూ ఎఐసిసికి లేఖ రాసినట్టు తెలిపారు. దానికి ఒప్పుకుని నిర్ణయం తీసుకున్నందుకు వారికి రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. రజాకార్ల చేతిలో ఖర్గే కుటుంబం చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కలను నిజం చేసిన కాంగ్రెస్ పార్టీ చారిత్రకంగా తెలంగాణకు ఎంతో ముఖ్యమైందన్నారు.

నేడు హైదరాబాద్‌లో గురుపూజోత్సవం

- 126 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంగళవారం ఉదయం 10 గంటలకు గురుపూజోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఎ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరించనున్న ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డితోపాటు విశిష్ట అతిథులుగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, పలువురు ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు గౌరవ అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ ఏడాది రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2023కు 126 మందిని ప్రభుత్వం ఎంపిక చేసింది. వారికి గురుపూజోత్సవం సందర్భంగా మంగళవారం వారికి అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ సందర్భంగా వారిని సన్మానించడంతోపాటు రూ.10 వేల నగదు, ప్రశంసాపత్రం, శాలువా, బంగారుపూత పూసిన రజతపతకాన్ని అందజేస్తారు.

ఉపాధ్యాయులకు సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణను, జ్ఞానాన్ని పెంపొందించి లక్ష్యం పట్ల స్పష్టమైన అవగాహనను కలిగించి వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ' అనే సూక్తి తల్లిదండ్రుల తర్వాత గురువుకున్న ప్రాధాన్యతను తెలియజేస్తుందని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమానికి, అభివృద్ధికి సమర్థవంతమైన కార్యాచరణను అమలు చేస్తున్నదని తెలిపారు. గురుకుల విద్యలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.

నాణ్యమైన విద్యను అందిస్తూ రేపటితరాన్ని తీర్చిదిద్దడంలో ముందంజలో ఉందని వివరించారు. గుణాత్మక విద్యను అందిస్తూ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ సత్ఫలితాలను ఇస్తున్నదని తెలిపారు. తాము చేపట్టిన ఈ విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చదువుల్లోనూ, క్రీడల్లోనూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని ప్రపంచానికి చాటుతున్నారని పేర్కొన్నారు. విద్యారంగ ప్రగతి పట్ల ప్రభుత్వానికున్న అంకితభావానికి, చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని వివరించారు.

తొలిమెట్టు తరహాలో 'ఉన్నతి'

- హైస్కూల్ విద్యార్థులకు అమలు
- 6-9 తరగతి విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపే లక్ష్యం
- 182 మంది ప్రధానోపాధ్యాయులకు శిక్షణ పూర్తి
- నాలుగు విడతల్లో 2500 మంది ఉపాధ్యాయులకు ట్రైనింగ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తొలిమెట్టు తరహాలో విద్యాశాఖ మరో కార్యక్రమం ఉన్నతికి శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు ప్రాథమిక స్థాయి విద్యార్థులపై దృష్టిపెట్టిన విద్యాశాఖ ఇకపై ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించాలని ఈ విద్యాసంవత్సరం ఆరు నుంచి తొమ్మిది తరగతుల విద్యార్థులకు ఉన్నతి కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమ అవశ్యకత, లక్ష్యాలు, విధివిధానాలు, వాచకాలు, బోధనా ప్రణాళికలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కోసం ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పిస్తోంది. ఇప్పటికే హెచ్‌ఎంలకు అవసరమైన శిక్షణ పూర్తిచేయగా.. మరో నాలుగు విడుతల్లో ఉపాధ్యాయులకు ట్రైనింగ్ ఇప్పించనున్నారు.

కరోనా అనంతర పరిస్థితుల్లో విద్యార్థులు సామర్థ్యాలను సాధించడంలో వెనుకబడి ఉన్నట్టు వివిధ సర్వేలు చెబుతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే విద్యార్థులు పై తరగతులకు వెళ్లడం తప్పితే.. వారిలో అభ్యసన సామర్థ్యాలు, అకడమిక్ పరంగా స్టాండర్డ్స్ పొందలేరు. వీటిని అధిగమించడానికి 'ఉన్నతి' కార్యక్రమం దోహదపడనుంది. ఇందుకోసం ఇప్పటికే రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ జిల్లాకు చెందిన నలుగురు రిసోర్స్ పర్సన్‌లు శిక్షణ తీసుకోగా.. వారు జిల్లాలోని 182 హెడ్‌మాస్టర్లకు రెండు విడతల్లో ఈ నెల 21 నుంచి 28 వరకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని 16 మండలాల(24జోన్ల)కు సంబంధించి తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం కలిపి 48 మంది టీచర్లు ట్రైనింగ్ పూర్తిచేసుకోగా.. వారంతా నాలుగు దశల్లో 2500 ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో సబ్జెక్టుకు వంద మంది చొప్పున మొదటి విడత ఈనెల 29,30, సెప్టెంబర్ 01 తేదీల్లో, రెండో విడుత వచ్చే నెల 2,4,6 తేదీల్లో, మూడో విడుత 11,12,13 తేదీల్లో, నాలుగో విడుత 14,15,16 తేదీల్లో ఉర్దూ మీడియం వారికి ట్రైనింగ్ పూర్తి చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 182 ఉన్నత పాఠశాలలుండగా.. వీటి పరిధిలో 38 వేల మంది విద్యార్థులు విద్యనభ్య సిస్తున్నారు. అలాగే దాదాపు 2500 మంది ఉపాధ్యాయులు ఇందులో భాగస్వాములు కానున్నారు.

'ఉన్నతి' లక్ష్యం ఇదే..

పాఠశాల విద్య పూర్తయ్యేసరికి విద్యార్థులందరూ భాషలో మౌలిక సామర్థ్యాలను చదవడం, రాయడంతోపాటు సామర్థ్యాల వారీగా అభ్యసన ఫలితాలను సాధించడమే ఉన్నతి ఉద్దేశం. నాన్ లాంగ్వేజెస్‌లో పాఠానికి అవసరమైన పూర్వ భావనలు, పలు అంశాలపై అవగాహన కలిగించే ఆయా సబ్జెక్టులకు సంబంధించిన అభ్యసన ఫలితాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యం. అప్పుడే గుణాత్మక విద్యను సాధించనట్టుగా భావించవచ్చు.

ప్రణాళిక ప్రకారం ముందుకు..

ఉన్నతి కార్యక్రమం ఆరు నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం నిర్దేశించింది. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్రారంభంలోనే బేస్ లైన్ టెస్ట్ నిర్వహిస్తారు. అందుకోసం ప్రశ్నాపత్రం రూపొందించి పిల్లల స్థాయిని గుర్తించి నమోదు చేస్తారు. అనంతరం స్థాయికి అనుగుణంగా బోధన ప్రణాళికలను రూపొందించుకుని వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళిక, పీరియడ్ ప్రణాళిలను సిద్ధం చేసుకుంటారు. 45 నిమిషాల బోధనా పీరియడ్‌ను సోపానాల ప్రకారం అర్థవంతంగా పఠనోత్సవాన్ని నిర్వహిస్తారు. పిల్లల స్థాయికి అనుగుణంగా బోధనా ప్రక్రియలు, వ్యూహాలను రచించుకుంటారు. భాషా సబెక్టులతో పాటు నాన్ లాంగ్వేజెస్ బోధనలో కూడా కొంత సమయాన్ని ప్రతి పీరియడ్‌లో పిల్లలతో చదవించడానికి కేటాయిస్తారు. సబ్జెక్టుల వారీగా నిర్దేశించిన సామర్థ్యాలను పరీక్షించి పిల్లల ప్రగతిని ఒక రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. హెచ్‌ఎంలు నెల వారీగా నిర్వహించే పాఠశాల స్థాయి సమీక్షా సమావేశానికి హాజరై పిల్లల ప్రగతిని చర్చిస్తారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు, సమీక్షా సమావేశాల్లో ఉపాధ్యాయుల పనితీరును అంచనా వేసి వారికి మార్గదర్శనం చేస్తారు.

'ఉన్నతి' విజయవంతం కోసం కృషి చేస్తాం : ఆర్ రోహిణీ, డిఇఒ, హైదరాబాద్

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్నతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తాం. ఇందుకోసం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శిక్షణ ద్వారా పూర్తి అవగాహన కల్పిస్తాం. విద్యార్థుల పరిస్థితిని అంచనా వేస్తూ.. నిరంతరం పర్యవేక్షించి ఉత్తమ ఫలితాలు సాధించేలా పనిచేస్తాం.

గుడిసెలను కూల్చిన వారిపై కేసులు పెట్టాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నివాస స్థలాలకు పట్టాలివ్వాలని ఐదు నెలలుగా గుడిసెలు వేసుకుని పోరాడుతున్న పేదలపై దాడి చేసి.. గుడిసెలను కూల్చి కాల్చేసిన దుండగులపై వెంటనే కేసులు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన భూపోరాట క్షేత్రం వద్దకు వెళ్లి బాధితులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. దుండగులపై పోలీసులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పేదలపై కేసులు నమోదు చేయడంలో ఉన్న శ్రద్ధ.. కబ్జాదారులపై ఎందుకు లేదని ప్రశ్నించారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి రెండ్రోజులు కావస్తున్నా ఏ ఒక్కరినీ అరెస్టు చేయకపోవడంలో పోలీసుల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే నిందితులను అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బోడంకి చందు, పట్టణ కార్యదర్శి ఎండి హవేశ్ తదితరులు ఉన్నారు.

ఎవరెన్ని ట్రిక్కులు చేసినా బిఆర్‌ఎస్‌దే హ్యాట్రిక్

- మంత్రులు హరీశ్‌రావు, ఇంద్రకరణ్ రెడ్డి, దయాకర్ రావు, సత్యవతి రాథోడ్
- పాలకుర్తిలో రూ.160 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎవరెన్ని ట్రిక్కులు చేసినా హాట్రిక్ మాత్రం బిఆర్‌ఎస్‌దేనని మంత్రి హరీశ్ రావు అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వెల్మిడి గ్రామంలో శ్రీ సీతారామచంద్రుల స్వామి దేవాలయ పున్ణప్రతిష్ఠతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. బిఆర్‌ఎస్ మూడోసారి అధిక సీట్లతో అధికారంలోకి వచ్చి హాట్రిక్ కొడుతుందన్నారు. కెసిఆర్ ఆశీస్సులతో పాలకుర్తిని అభివృద్ధి చేసిన ఘనత దయాకర్ రావుదేనని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడా ప్రజలకు మట్టి అంటకుండా మంత్రి దయాకర్ రావు సీసీ రోడ్లు వేయించారన్నారు. మంత్రి ఎర్రబెల్లి కోరిక మేరకు పాలకుర్తిలో 50 పడకల ఆస్పత్రిని త్వరలో మంజూరు చేస్తామని చెప్పారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో 24 గంటలు ఇస్తున్న కరెంటు వేరే ప్రభుత్వం వస్తే వచ్చే పరిస్థితి లేదన్నారు. బిజెపి ఓటమి భయంతో జెమిలి పద్ధతి తెరమీదికి తీసుకు వస్తుందన్నారు. దక్షిణ భారతదేశంపై బిజెపి చూస్తున్న చిన్న చూపునకు ఈ ప్రాంత ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడమే కాకుండా దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. కర్ణాటకలోనే కాకుండా దక్షిణ భారతదేశంలో బిజెపి పూర్తిగా వాష్ అవుట్ అవుతుందని చెప్పారు. సమావేశంలో ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఆరూరి రమేష్, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 50/2019

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer.
.... Disputant

A N D

Mukkadala Nagaraju & Other
.... Opponents

To

1. Mukkadala Nagaraju S/o. Nageshwar Rao , Hindu, Aged about 34 year, Occ: PVT Employee, R/o.SVR Complex, Rama Takies Line, Macherla Post & Mandal,Palandu District.
2. Golla Sandhya , D/o.Balaiah Hindu, Aged about 30 years, Occ:Railway Employee, R/o.H.No 20-50,Goutham Nagar, Maklkajgiri, Hyderabad.
3. Durbhakulananda Ashok Kumar, S/o. Koteshwar Rao, Hindu, Aged about 42 years, Occ: Asst Cashier, R/o. H.No. 7-12-8/7/8 Madavavari Veedi Repalla Post & Mandal Guntur District.
4. DevallaVenkata Rao, S/o Venkatesh warlu, Aged about 32 years, Occ: Business R/o.HNo 12-3-111, 25th Ward, Macherla Town, Palandu District.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023** Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// **BY ORDER OF THE COURT** //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 52/2019

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer.
.... Disputant

A N D

Jonnalagadda Haron Rao & Other
.... Opponents

To

1. Jonnalagadda Haron Rao S/o. Irmiya, Hindu, Aged about 29 year, Occ: SPF Constable R/o. Q.No. B/301 Pylon Colony , Nagarjuna Sagar Village Peddavoora Mandal Nalgonda District.
2. Gudipudi Vijay Raju S/o. Divid Raju, Hindu, Aged about 30 years, Occ: Constable R/o. H.No. 7-3021 Velpalam Town & Mandal Prakasham District
3. Thadamalla Meena Kumari, W/o.Balakrishna Hindu, Aged about 52 years, Occ:Sweeper in N.S Dam R/o. Q.No.-C/38, Pylon Colony , Nagarjuna Sagar Village Peddavoora Mandal Nalgonda District
4. Kalimela Jagannadha Reddy ,S/o Appa Rao Hindu, Aged about 32 years, Occ: SPF Constable R/o.HNo 4-46Veduru Nagaram Addateegala Mandal East Godavari District

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// **BY ORDER OF THE COURT** //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No.233/2016

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer.
.... Disputant

A N D

Panukori Bangaraiah & Other
.... Opponents

To

1. Panukori Bangaraiah,S/o.Kotaiah, Hindu, Aged about 40 year W/as Main Restourant Pylon, C/o Hno BII/149 , Pylon Colony, Nagarjuna Sagar , Nalgonda District
2. Pinala Krishna, S/o. Guravaiah, Hindu, Aged about 56 years, W/as Watch Man AP Zenco Pylon, C/o H.No. E/240, Pylon Colony, Nagarjuna Sagar, Nalgonda District
3. Dadi Srinisas Rao S/o.Veeranadu, Hindu, Aged about 48 years, W/as Mazdor AP Zenco Pylon, C/o H.No.10-H22/23,Pylon Colony,Nagarjuna Sagar,Nalgonda District
4. Derangula Veeraiah,S/o.Punna Rao,Hindu, Aged about 43 years, W/as Regional Manager Kapil Chits (Kosta) Pvt Ltd,Macherla, C/o. Obulesunipalem (po) Durgi (md) Guntur (Dist)
5. Middiddodi Srinivas Rao, S/o. Peda Anjaneyulu Aged about 36 W/as Acounts Officer Kapil chits (kosta) Pvt Ltd Macherla, C/o paluvaigate (Po) Rentachinthala (md) Guntur (Dist).

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// **BY ORDER OF THE COURT** //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 236/2016

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla-2 Branch
Represented by its, Legal Officer.
.... Disputant

A N D

Kodamagundla Mallikarjuna & Other
.... Opponents

To

1. Kodamagundla Mallikarjuna, S/o. Cennaiah (Late), Hindu, Aged about 39 year, W/asGarment Helper-II Haritha Vijaya Vihar Hill Colony,C/oD no P/110 Pylon Colony, Nagarjuna sagar, pedhavoora, (md), Nalgonda District.,
2. Patsam Ramesh, S/o. Sammaiah, Hindu, Aged about 40 years, W/as Cook Haritha Vijaya Vihar Hill Colony C/o Q.no BII/397 Hill Colony Nagarjuna sagar, Nalgonda District.,
3. Mourathi Indira,D/o.Lazars Stanly, Hindu, Aged about 45 years, W/as Garment Helper-II Haritha Vijaya Vihar Hill ColonyC/o Q.no SB/91 V.P. South Nagarjuna sagar, Macherla, Palandu District
4. Jathavathhu Rangayamma ,D/o Madhav Hindu, Aged about 31 years, W/asGarment Helper-II Haritha Vijaya Vihar Hill ColonyC/o H:No B/464 Hills colony Nagarjuna sagar, Nalgonda District.,

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// **BY ORDER OF THE COURT** //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist. NARASARAO PET,
Date: 25-08-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No.21/2017

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer.
.... Disputant

A N D

Kurimeti Venkata Ratnam & Other
.... Opponents

To

1. Kurimeti Venkata Ratnam, S/o. Kasaiah, Hindu, Aged about 49 year R/o Qno:E/403 Hilla Colony, Nagarjuna Sagar, Nalgonda. Telangana.
2. Kurimeti Chiranjeevi, S/o. Kasaiah Hindu, Aged about 31 years, Occ: Irrigation Dept Subordinate, R/o. Qno. E/403, Hilla Colony, Nagarjuna Sagar, Nalgonda, Telangana.
3. Shaik Shafiullah, S/o. Saheb hussain Muslim, Aged about 51 years, Occ.Sargent, R/o Qno: BII/141, Pylon Colony, Nagarjuna Sagar, Nalgonda District, Telangana.
4. Shaik Khasim ,S/o .Masthan Hindu, Aged about 53 years, Occ:Health Office Driver, R/o Qno: B/289 Pylon Colony, Nagarjuna Sagar, Nalgonda District, Telangana.
5. Kanthunuri Srinivas Reddy, S/o. Thirupathi Reddy, Hindu Aged about 39 Occ:Watch Men, R/o. Qno: B/372 Pylon Colony, Nagarjuna Sagar, Nalgonda District, Telangana.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23 -09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// **BY ORDER OF THE COURT** //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

NATURITE AGRO PRODUCTS LIMITED
CIN: L01119TG1990PLC011554
Registered office: Sy. No. 711-713, LalgadiMalakpet Village, Shamir pet Mandal, R. R. District, Telangana - 500014

33వ ఎజిఎం, ఇ-ఓటింగ్, బుక్ క్లోజర్‌పై నోటీసు

కంపెనీ 33వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) 28 సెప్టెంబర్ 2023వ తేదీ గురువారం, మ.02.00 గం.లకు సర్వే నెం.711-713, లాల్‌గడీ మలక్‌పేట గ్రామం, ఆర్.ఆర్. జిల్లా, తెలంగాణ-500078 నందు గల కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీస్ నందు నిర్వహించబడునని ఈ నోటీసు ద్వారా సభ్యులకు తెలియ చేయటమైనది. పైన పేర్కొన్న ఎజిఎం నోటీసు, 2022-23 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ వార్షిక నివేదికను ఇ-మెయిల్ చిరునామాలు రిజిస్టర్ చేసుకున్న సభ్యులకు ఎలక్ట్రానిక్ పద్ధతిలోనూ, భౌతిక పద్ధతి లోనూ ఇతరులకు వారి రిజిస్టర్డ్ చిరునామాలకు సెప్టెంబర్ 5, 2022న పంపబడ్డాయి. పైన పేర్కొన్న పత్రాలకు చెందిన కాపీలు కంపెనీ వెబ్‌సైట్‌లోనూ, పరిశీలనకు కంపెనీ పనివేళల్లో రిజిస్టర్డ్ ఆఫీస్‌లోనూ అందుబాటులో వుంటాయి.

కంపెనీ సభ్యుల రిజిస్టర్, షేర్ ట్రాన్స్‌ఫర్ బుక్స్ 22 సెప్టెంబర్ 2023 శుక్రవారం నుండి 28 సెప్టెంబర్ 2023 గురువారం (రెండు రోజులూ కలిపి) వరకూ మూసివేసి వుంటాయని ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 108, కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రెగ్యులేషన్స్ 2014లోని సవరించిన 20వ రెగ్యులేషన్, సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్‌లోని 44వ రెగ్యులేషన్ ప్రకారం ఎజిఎంలో నిర్వహించే అన్ని కార్యకలాపాలపై సభ్యులకు ఇ-ఓటింగ్ సౌకర్యం కల్పించబడింది. ఎజిఎం కార్యకలాపాలను సభ్యులు ఇ-ఓటింగ్ ద్వారా నిర్వహించవచ్చు. ఇ-ఓటింగ్ సౌకర్యం కల్పించటం కోసం కంపెనీ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్‌ఎల్) ను అధీకృత సంస్థగా కంపెనీ నియమించింది.

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ 25 సెప్టెంబర్ 2023 సోమవారం ఉ. 9 గం.ల నుండి ప్రారంభమై బుధవారం, 27 సెప్టెంబర్, 2023, సా.5 గం.లకు (రెండు రోజులూ కలిపి) ముగుస్తుంది. సమయం ముగిసిన తరువాత ఇ-ఓటింగ్ సౌకర్యం అందుబాటులో వుండదు. రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-ఓటింగ్ మాడ్యూల్ డిజేబుల్ చేయబడుతుంది. కటాఫ్ తేదీ అగనా.. గురువారం 21 సెప్టెంబర్, 2023 డిపాజిటరీస్ నిర్వహించే కంపెనీ సభ్యుల రిజిస్టర్ లేదా యాజమాన్య లబ్దిదారుల రిజిస్టర్‌లో పేరు నమోదయిన వారికి మాత్రమే ఈ/ఎజిఎం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం అందుబాటులో వుంటుంది. కటాఫ్ తేదీ నాటికి కంపెనీ పెయిడప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో భౌతిక రూపంలో కలిగి వున్న షేర్ల నిష్పత్తికి అనుగుణంగా సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ / ఎజిఎంలో ఇ-ఓటింగ్ హక్కు లభిస్తుంది.

ఎజిఎం నోటీసు పంపిన తరువాత కటాఫ్ తేదీకి ముందు కంపెనీ షేర్లను కొనుగోలుచేసి సభ్యులుగా మారిన వారు రిమోట్ ఇ-ఓటింగ్ లేదా సమావేశ సమయంలో ఓటింగ్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. సిడిఎస్‌ఎల్ వద్ద ఇప్పటికే రిజిస్టరయిన వారు ఓటింగ్ కోసం ప్రస్తుత యూజర్ ఐడి, పాస్‌వర్డ్‌లను ఉపయోగించవచ్చు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన యూజర్‌ఐడి, పాస్‌వర్డ్ జనరేట్ చేసే విషయంలో సహాయం కోసం సభ్యులు కంపెనీని సంప్రదించవచ్చు. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ముందుగా ఓటు హక్కు వినియోగించుకున్న సభ్యులు ఎజిఎంకు హాజరు కావచ్చు. అయితే వారికి సమావేశంలో మరోసారి ఓటు వేసే అవకాశం వుండదు. ఎజిఎం నోటీసు, ఇ-ఓటింగ్‌పై సూచనలు, 2022-23 వార్షిక నివేదిక సంక్షిప్త రూపం కంపెనీ వెబ్‌సైట్ www.naturiteagroproducts.comలో అందుబాటులో వుంటాయి.

ఇ-ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన సూచనల కోసం సభ్యులు 33వ వార్షిక నివేదికను సంప్రదించాల్సిందిగా సూచించబడుతున్నారు. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు వుంటే సభ్యులు వెంచర్ కాపిటల్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెట్‌కు చెందిన ఇ.ఎస్.కె ప్రసాద్‌ను 040-23818475, యూనిట్: నేచురైట్ ఆగ్రో ప్రోడక్ట్స్ లిమిటెడ్‌ను 040-27564884 ఫోన్ లేదా ఇమెయిల్ ఐడి naturiteinvestors@gmail.comద్వారా సంప్రదించవచ్చు.

By Order of the Board of Directors
For NATURITE AGRO PRODUCTS LIMITED
sd/-
Dr.G.Vallabh Reddy
Managing Director

Place: Hyderabad
Date : 04-09-2023

ఫారం - ఎ

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016 క్రింద)

మోహన కాటన్ గిన్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఋణదాతల సమాచారం కొరకు

	సంబంధిత వివరములు	
1	కార్పొరేట్ డెబ్‌టార్ పేరు :	మోహన కాటన్ గిన్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్
2	కార్పొరేట్ డెబ్‌టార్ వారి ఇన్‌కోపరేషన్ తేది	26-03-2013
3	అథారిటీ క్రింద గల కార్పొరేట్ డెబ్‌టార్ ఇన్‌కార్పొరేటెడ్ / రిజిష్టర్డు	ఆర్‌ఓసి - విజయవాడ
4	కార్పొరేట్ ఇడెంటిటి నెం. : / లిమిటెడ్	U17291AP2013PTC086614
5	కార్పొరేట్ డెబ్‌టార్ రిజిష్టర్డు ఆఫీస్ చిరునామా మరియు ప్రిన్సిపల్ ఆఫీస్ (ఉన్నట్లయితే)	డి.నెం.3-153, గరపాడు (పోస్టు), వట్టి చెరుకూరు (మండలం), గుంటూరు జిల్లా, కృష్ణా, ఆం.ప్ర.-522017, ఇండియా
6	గౌరవనీయం కార్పొరేట్ డెబ్‌టార్ ఇన్‌సాల్వెన్సీ కమెన్స్‌మెంట్ తేది	ప్రొనౌన్స్‌మెంట్ ఆర్డర్ తేది.01-09-2023 ఆర్డర్ లభించు తేది మరియు ఆర్డర్ రశీదు తేది.-04-09-2023
7	ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ముగించుటకు అంచనా తేది	28-02-2024
8	ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ గా నియమించబడిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబర్	సిఎ ఇమ్మానేని చైతన్య కిరణ్ రిజిష్టరు నెం. : IBBI/IPA-002/IP-NO1257/ 2023-2024/14280
9	బోర్డు నందు రిజిష్టరు కాబడిన ఇంటీరియమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ వారి చిరునామా మరియు ఈ-మెయిల్	cirp.mohana2023@gmail.com #40-26-22, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా, మొహిద్దీన్ వీధి, చంద్రమౌళీపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010
10	ఇంటీరియమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ వారిని సంప్రదించుటకు ఉపయోగించు చిరునామా మరియు ఈ-మెయిల్	cirp.mohana2023@gmail.com #40-26-22, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా, మొహిద్దీన్ వీధి, చంద్రమౌళీపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010
11	క్లెయిమ్‌లు సమర్పించుటకు చివరి తేది	19-09-2023
12	మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులచే నిర్ధారించబడిన సెక్షన్ 21 లోని సబ్ సెక్షన్ (6ఎ) యొక్క నిబంధన (బి) ఋణదాతల యొక్క వర్గీకరణ	వర్తించదు
13	ఒక్కొక్క క్లాస్‌లో ఋణదాతల యొక్క అధీకృత ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వధ్యంతర దివాలా నిపుణులుగా గుర్తించబడిన వారి పేర్లు (ఒక్కొక్క క్లాస్ లో మూడు పేర్లు)	వర్తించదు
14	ఎ) సంబంధిత ఫారములు మరియు బి) అధీకృత ప్రతినిధుల వివరములు లభ్యమగు ప్రదేశం	వెబ్ లింక్ : https://ibbi.gov.in/en/home/downloads

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా మోహన కాటన్ గిన్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభించుటకు తేది.01-09-2023 న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారు ఉత్తర్వులు జారీ చేసినారు.

ఎంట్రీ నెం.10, పైన తెలిపిన చిరునామా వద్ద ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు తేది.19-09-2023 న లేదా ఆలోగా రుజువులతో తమ క్లెయిమ్స్ దాఖలు చేయవలసినదిగా మోహన కాటన్ జిన్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ క్రెడిటార్లను కోరబడుచున్నారు.

ఫైనాన్షియల్ క్రెడిటారు వారి క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువులతో దాఖలు చేయవలెను. ఇతర క్రెడిటార్లు అందరూ స్వయంగా లేదా తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానంలో రుజువులతో క్లెయిమ్‌లు దాఖలు చేసుకోవచ్చును.

ఎంట్రీ నెం.12 లో నమోదైనట్లుగా ఒక తరగతికి చెందిన ఒక ఆర్థిక ఋణదాత వారి అధీకృత ప్రతినిధిని ఎంట్రీ నెం.13 లో నమోదైన ముగ్గురు దివాలా నిపుణఉల మధ్య వారి ఇష్టానుసారముగా తెలియజేస్తూ ఫారం సిఎ-వర్తించదు తరగతిలోని అధీకృత ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లుగా తెలియజేయబడును. తప్పుడు సమాచారం లేదా అసంబద్ధ సాక్ష్యములు దాఖలు చేసినచో జరిమానాలు విధించబడును.

సం/- సిఎ ఇమ్మానేని చైతన్య కిరణ్
ఇంటీరియమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-002/IP-NO1257/2023-2024/14280

తేది : 05-09-2023
ప్రదేశం : విజయవాడ

'మున్నేరు'కు అడ్డుగోడ

- రూ.692 కోట్లు మంజూరు చేస్తూ జిఒ విడుదల
- నదికి ఇరువైపులా 8.5 కి.మీ పొడవునా ఆర్‌సిసి వాల్
- 10 మీ. ఎత్తుతో పోలేపల్లి నుంచి ప్రకాశ్‌నగర్ వరకు నిర్మాణం
- మధ్యలో రెండు మీటర్ల ఎత్తుతో మూడు చెక్‌డ్యామ్‌లు!
- 3.5 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఆధారంగా డిజైన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మున్నేరు వరదల నుంచి ఖమ్మం నగరం, ఖమ్మం రూరల్ మండల వాసులకు విముక్తి లభించింది. రూ.692.5 కోట్లతో ఆర్‌సిసి (రెయిన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్) వాల్ నిర్మాణానికి ప్రభుత్వం సోమవారం జిఒ విడుదల చేసింది. దీని ప్రతులను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విలేకరులకు పంపిణీ చేశారు. ఈ వాల్ నిర్మాణం, దీని ప్రత్యేకతల గురించి వివరించారు. వరదలు వచ్చిపోయిన నెలరోజుల వ్యవధిలోనే శాశ్వత పరిష్కారం చూపుతున్నట్టు ప్రకటించారు. బిఆర్ఎస్ హయాంలో రెండేండ్ల కిందట ఖమ్మం నగర పాలక సంస్థ ఎన్నికల సందర్భంగా మొదలైన మున్నేరుపై అడ్డుగోడ హామీ ప్రస్థానం అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళైనా నెరవేరుతుండటంపై పరివాహక ప్రాంత వాసుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

ఆర్‌సిసి వాల్ నిర్మాణ ప్రత్యేకతలు..

మున్నేరుకు ఇరువైపులా 8.5 కి.మీ పొడవున 10 మీటర్ల ఎత్తుతో ఆర్‌సిసి వాల్‌ను నిర్మిస్తారు. గోళ్లపాడు చెక్‌డ్యామ్ డౌన్ స్ట్రీమ్ దగ్గర నుంచి ప్రకాశ్‌నగర్ చెక్‌డ్యామ్ వరకు దీన్ని ఏర్పాటు చేస్తారు. అటు ఖమ్మం వైపు, ఇటు పాలేరు నియోజకవర్గం వైపు నిర్మించే గోడలను అనుసరిస్తూ మురుగు నీటి కాల్వలనూ నిర్మిస్తారు. వీటిని ప్రకాశ్‌నగర్ చెక్‌డ్యామ్ వెలుపల వరకు చేపడతారు. రెండు గోడలకు మధ్య 230 మీటర్ల దూరం ఉంటుంది. నది మధ్య భాగం నుంచి అటు 115, ఇటు 115 మీటర్ల చొప్పున విభజించి గోడలు నిర్మిస్తారు. నదిపై మూడు చెక్‌డ్యామ్‌లను నిర్మించనున్నారు. దానవాయిగూడెం, కరుణగిరి, ధంసలాపురం వద్ద ఈ చెక్‌డ్యామ్‌లను ఏర్పాటు చేస్తారు. ఒక్కో చెక్‌డ్యామ్‌ను రెండు మీటర్ల ఎత్తుతో నిర్మిస్తారు. వంద సంవత్సరాల్లో గరిష్టంగా నమోదైన వరదలను ప్రాతిపదికగా తీసుకుని మొత్తం 3.5 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా ఎలాంటి నష్టం చోటుచేసుకోకుండా ఈ గోడలను నిర్మిస్తారు.

మొత్తానికి మున్నేరుకు మహర్దశ..

రెండున్నరేండ్ల క్రితం మున్నేరుపై కరకట్ట నిర్మాణానికి రూ.146 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. కానీ అది ఆచరణకు నోచుకోకపోవడంతో జులై 27, 2023 ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతాన్ని వరద అతలా కుతలం చేసింది. మొత్తంగా నగరంలోని దాదాపు ఆరేడు డివిజన్లు, ఖమ్మం రూరల్ మండలంలో నాలుగు పంచాయతీల్లో వరద ప్రభావం తీవ్రంగా ఉండటంతో పలువురు నిరాశ్రయులయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వచ్చిన ఈ వరదల పుణ్యమాని.. ప్రభుత్వం ఆగమేఘాల మీద స్పందించింది. కరకట్ట నిర్మించకపోతే జిల్లాలోని రెండు జనరల్ నియోజకవర్గాలు ఖమ్మం, పాలేరు ఫలితాలపై ఆ ప్రభావం ఉంటుందని భావించి వేగంగా నిర్ణయం తీసుకుందన్న ప్రచారం జరుగుతున్నది. కరకట్టకు బదులు ఆర్‌సిసి వాల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం తాజాగా రూ.692.5 కోట్లు మంజూరు చేస్తూ విడుదల చేసిన జిఒను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మంత్రిగా తన నాలుగేళ్ల ప్రస్థానం సందర్భంగా సోమవారం మీడియాకు రిలీజ్ చేశారు. మరో నెలరోజుల్లో ఆర్‌సిసి వాల్ పనులు ప్రారంభమవుతాయని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

వర్షం పడితే మున్నేరు వరదతో నిండిపోయిన గ్రామం (ఫైల్‌ఫొటో)

2006లోనూ ఇలాగే వరదలు వచ్చినా ఇంతగా నష్టం వాటిల్లలేదు. ఈసారి భారీ నష్టం ఉండటంతో ప్రభుత్వం స్పందించడంపై మున్నేరు పరివాహక ప్రాంత వాసుల్లో హర్షం వ్యక్తమవుతోంది. మున్నేరు వరదలు.. ప్రభుత్వ నిర్లక్ష్యంపై 'ప్రజాశక్తి' అనేక కథనాలు రాసింది. ఇందుకుగాను స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

మరో నాలుగు రోజులు వర్షాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఈశాన్య బంగాళాఖాతం పరిసర ప్రాంతంలో కేంద్రీకృతమైన ఆవర్తనం సోమవారం నాటికి వాయవ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇది సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని తెలిపింది. దీని ప్రభావంతో వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో రాబోయే 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఫలితంగా తెలంగాణ వ్యాప్తంగా అక్కడక్కడా రెండు రోజులపాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బుధ, గురువారాల్లో కూడా దీని ప్రభావం కొనసాగుతుందని, కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. మంగళవారం పలుచోట్ల ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రంలో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతున్నట్లు తెలిపింది.

సంఘవిపై దాడి చేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షించాలి : మల్లు లక్ష్మి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సంఘవిపై దాడి చేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లోని ఆర్టీసీ కాలనీలో నివాసముంటున్న సంఘవి ఇంటిపై ఉన్మాది శివకుమార్ దాడి చేశారని, అడ్డు వచ్చిన తమ్ముడు పృథ్వీపై కత్తితో పొడిచి చంపాడని తెలిపారు. సంఘవిని పెళ్లి చేసుకుందాం రా..అంటూ దాడి చేశాడని పేర్కొన్నారు. ఎఐజీ ఆస్పత్రితో చికిత్స పొందుతున్న సంఘవిని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి శశికళతో కలిసి వారు పరామర్శించారు. రాజధాని నగరంలో పట్టపగలు అత్యంత దుర్మార్గంగా జరిగిన నేరమని తెలిపారు. ఇలాంటి దాడులు రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టాల్సిన యంత్రాంగం మాటలకే పరిమితమవుతోందని విమర్శించారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించి తక్షణం శివకుమార్‌కు తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సంఘవి కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలని, సంఘవికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఆమె చేస్తున్న వైద్య విద్యను పూర్తి చేసేలా ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు.

అది నినాదంగానే మిగులుతుంది..

ఒకే దేశం - ఒకే ఎన్నికలపై ప్రవీణ్‌కుమార్ విమర్శ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనేది నినాదంగానే మిగులుతుందని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికల వల్ల రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి కోల్పోతాయని చెప్పారు. బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేల భూ కబ్జాలపై ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి చీకటి దందాను అడ్డుకున్నందుకే సూర్యాపేటలో బీసీ నేత వట్టే జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు పెట్టారన్నారు. మంత్రితో జానయ్యకు ప్రాణహాని ఉందన్నారు. కేసీఆర్ పాలనలో బీసీలపై దాడులు పెరిగాయని చెప్పారు. ప్రతిపక్ష నేతల ఫోన్లు ప్రభుత్వం ట్యాప్ చేస్తుందని ఆరోపించారు. దీనికోసమే పోలీసు అధికారి దుగ్యాల ప్రణీత్‌రావుకు ప్రమోషన్ ఇచ్చారని చెప్పారు. 30 వేల ఎకరాల పేదల అసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుటుందన్నారు. త్వరలోనే బిఎస్‌పి అభ్యర్థులను ప్రకటించనున్నట్లు చెప్పారు.

రిసెప్షన్ రోజే వరుడు మృతి

సిద్దిపేటలో విషాదం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిద్దిపేట జిల్లాలో ఓ పెళ్లింట తీవ్ర విషాదం నెలకొంది. పెళ్లయిన మరుసటి రోజే వరుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సిద్దిపేట గ్రామీణ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పెంటాచారి, జయలక్ష్మి దంపతులకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు. కుమారుడు నారోజు నిరంజన్ (38) పట్టణంలోని ఇందిరానగర్ జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఈ నెల రెండున నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందిన వైష్ణవితో వివాహమైంది. సోమవారం మధ్యాహ్నం సిద్దిపేటలో రిసెప్షన్‌ను నిర్ణయించారు. వేకువజామున ఇంటి దాబాపైకి ఎక్కిన నిరంజన్ రిసెప్షన్ ఏర్పాట్లపై తన స్నేహితుడితో ఫోన్‌లో మాట్లాడుతుండగా.. ఇంటికి ఏర్పాటు చేసిన అలంకరణ దీపాలకు అనుబంధంగా ఉండే తీగల చుట్టను తగిలి అక్కడికక్కడే మృతిచెందారు. ఉదయం కుటుంబ సభ్యులు దాబాపైకి వెళ్లి చూడగా నిరంజన్ విగత జీవిగా పడి ఉన్నారు.

స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- స్వర్ణకారులకు చేయూతనందించాలి : రాఘవాచారి
- ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద మహాధర్నా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూతనందించాలని, స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడితే చేతివృత్తులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని భావించి ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన స్వర్ణకారులకు.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. కార్పొరేట్ తరహాలో నూతన జ్యువెలరీ షోరూంలు విరివిగా ఏర్పడటంతో స్వర్ణకార కుటుంబాలకు పనుల్లే రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆరు నెలల కాలంలోనే సుమారు పది కుటుంబాల్లో 14 మంది ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న ఐదు మెన్ కమిటీ రిపోర్ట్‌ను యథాతథంగా అమలు చేసి తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా ఇక్కడా స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. జిఒ 272 లోపాలను సవరించి.. పటిష్టంగా అమలు చేయాలని, స్వర్ణకారులపై పోలీసు వేధింపులను అరికట్టాలని అన్నారు. పుస్తె, మెట్టెలు, ప్రధాన ఉంగరాలు, లక్ష్మి రూపులు తదితర పనులను స్వర్ణకారులే చేసే విధంగా.. జ్యువెలరీ

షాపుల్లో వాటిని అమ్మకుండా ప్రభుత్వం జిఒ తీసుకురావాలని కోరారు. స్వర్ణకార వృత్తి చేస్తూ అకాల మరణం చెందిన వారి కుటుంబాలకు రూ. ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా, స్వర్ణకారులకు రూ.ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నాలో స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు రామదాసు లక్ష్మణాచారి, రవి ప్రశాంత్‌చారి, రాష్ట్ర కార్యదర్శి రాగిఫణి, సతీష్ చారి, ప్రచార కార్యదర్శులు నాగరాజు చారి, సతీష్ చారి, పోతులూరి చారి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల భారీ ర్యాలీ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్వర్ణకారులు సోమవారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో భారీ రాలీ నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ రోడ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణకారులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కార్పొరేట్ సంస్థలు, షాపుల్లో ఆభరణాలను విక్రయించడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్వర్ణకారులు ఉపాధిలేక ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంప్రదాయ ఆభరణాలైన పుస్తె, మట్టెలు, ఉంగరాలు, ముఖ్యమైన వాటిని స్వర్ణకారులు మాత్రమే తయారు చేసే విధంగా ప్రభుత్వం జీఓ తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణకారుల సంక్షేమానికి ప్రభుత్వం భరోసా కల్పించి తమ వృత్తిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి చిలుకూరి సందీప్ పాల్గొన్నారు.

ఎడతెరిపిలేని వాన

- స్తంభించిన జనజీవనం
- హైదరాబాద్‌లో రోడ్లు జలమయం
- మరో మూడు రోజులు వర్షాలు
- జిల్లా అధికారులతో సిఎస్ సమీక్ష

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఆవర్తనం కారణంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో గత రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తోంది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల జనజీవనం స్తంభించింది.

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, హైదర్‌నగర్, నిజాంపేట్, ప్రగతినగర్, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు వర్షం కురిసింది. దీంతో స్కూళ్లు, కార్యాలయాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లపైకి వరదనీరు చేరడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. రోడ్లపైకి వరద పోటెత్తింది. పలు కాలనీలను వర్షపు నీరు ముంచెత్తింది.

నిజామాబాద్‌లో ఎడతెరిపిలేని వర్షం కురిసింది. నగరంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్, వీక్లీ మార్కెట్, బోధన్ రోడ్డులోని మాలపల్లి రహదారులు పూర్తిగా వరదనీటితో నిండిపోయాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని పూలాంగ్ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షం నేపథ్యంలో జిల్లాలోని పలు పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు.

జగిత్యాల జిల్లా కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాల్లో సోమవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. కోరుట్లలో కాల్వలు నిండి రోడ్లపైకి మురుగునీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. మెట్‌పల్లిలోని చైతన్య నగర్, సాయిరాం కాలనీ, హనుమాన్ నగర్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ.. కోరుట్లలోని ఆదర్శనగర్, ముత్యాలవాడ, ప్రకాశం రోడ్డు తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వరదనీరు రోడ్లపైకి చేరింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ భారీ వర్షం కురిసింది. సంగారెడ్డిలో భారీ వర్షం కురవడంతో ప్రధాన మార్గంలో రోడ్లపైకి వరదనీరు చేరింది. జోగులాంబ గద్వాల జిల్లాలో గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. మానవపాడు మండలంలోని నారాయణపురం గ్రామ శివారులో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి కిందకు భారీగా వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో నారాయణపురం పరిసర గ్రామాల ప్రజలతో పాటు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరో మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమవారం జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనిఆదేశించారు.క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేయాలని సిఎస్ సూచించారు.

నాలాలో మహిళ గల్లంతు..!

హైదరాబాద్ నగరంలోని గాంధీనగర్‌లో నాలాలో పడినట్టు భావిస్తున్న మహిళ ఆచూకీ ఇప్పటి వరకు లభించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆదివారం మధ్యాహ్నం నుంచి మహిళ కనిపించకుండా పోయిన విషయం తెలిసిందే. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతంలో లక్ష్మి కుటుంబం నివాసముంటోంది. నాలాను ఆనుకుని వారి ఇల్లు ఉంది. వెనుకవైపు బాత్‌రూమ్ ఉంది. అయితే రెండేండ్ల కిందట నాలావైపు ఉన్న గోడ కూలిపోయింది. దాంతో నిచ్చెన సహాయంతో కిందకు దిగి కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి లక్ష్మి కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సమాచారం అందుకున్న జిహెచ్‌ఎంసి సిబ్బంది, డిఆర్‌ఎఫ్ బృందాలు మహిళ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. 100 మంది డిఆర్‌ఎస్, జిహెచ్‌ఎంసి సిబ్బంది నాలుగు బృందాలుగా విడిపోయి మూసీలో గాలిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి వర్షం కురుస్తుండటంతో నాలా ఉప్పొంగి ప్రవహిస్తోంది. సంఘటనా స్థలం నుంచి గాలింపు చర్యలు చేపట్టిన ఈ బృందాలు గోల్నాకా వరకు దాదాపు 10కిలోమీటర్ల మేర అణువణువు పరిశీలించాయి.ఇంట్లో పహరీ గోడపై గాజులు పగిలి ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. లక్ష్మి కిందపడి పోయిందా లేక ఏమైనా జరిగిందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఒక వేళ కాలు జారి నాలాలో పడిపోతే అరుపులు కేకలెందుకు వేయలేదు, ఎవరూ గమనించలేదా అనే కోణంలో ఆరా తీస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యమే కారణం: కుటుంబసభ్యులు

జిహెచ్‌ఎంసి అధికారుల నిర్లక్ష్యం వల్లే లక్ష్మి గల్లంతైందని ఆమె కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల కిందట ఇంటి గోడ కూలిపోయిందని, నాలాను ఆనుకుని తాము గోడ కట్టుకుంటామని చెప్పినా అధికారులు అంగీకరించలేదన్నారు. నాలా సమీపంలో ఓ గోడ నిర్మించిన తర్వాతే తాము గోడ కట్టుకోవాలని అధికారులు సూచించారని, కానీ ఇప్పటి వరకు వారుగోడ నిర్మించలేదన్నారు.గోడ ఉంటే ఘోరం జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. హుస్సేన్ సాగర్ దిగువనున్న మూసీ నాలాను ఆనుకుని వేలాది ఇళ్లు, వందలాది బస్తీలున్నాయి. అడుగుతీసి అడుగేస్తే నాలాలో పడిపోవాల్సిందే. ఇంటి వెనుకవైపు నాలాలో ప్రవహించే మురుగు నీటితో గోడలు నిత్యం తడిగా ఉంటాయి. గోడ కూలినా లేదా వెనుకవైపు డోర్ నుంచి పొరపాటున ఒక్క అడుగు బయటపెట్టినా అంతే సంగతులు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాలాకు పహరీ నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వరద నష్టాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- లభ్యంకాని మహాలక్ష్మి ఆచూకీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరద నష్టాల నియంత్రణకు విపత్తు నిర్వహణ చట్టానికి అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. భారీ వర్షాలు, వరదల సమయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గల్లంతైన గట్టం మహాలక్ష్మి కోసం గాలించి ఆచూకీ గుర్తించాలని సూచించింది. ఆమె మరణించినట్లు తేలితే కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించాలని ఆదేశించింది. జులై, ఆగస్టులో వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలంటూ చెరుకు సుధాకర్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు ధర్మాసనం మరోసారి విచారణ జరిపింది. వరదల్లో 47 మంది మృతి చెందారని, వారిలో 24 మందికి పరిహారం చెల్లించినట్లు ప్రభుత్వ న్యాయవాది హరేంద్ర ప్రసాద్ తెలిపారు. వరదల సమయంలో 192 సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి 20,387 మందికి తాత్కాలిక నివాసం, ఆవాసం, వైద్యసేవలు అందించినట్లు వివరించారు. అయితే, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గల్లంతైన మహాలక్ష్మి ఆచూకీ మాత్రం లభించలేదన్నారు. ధర్మాసనం ఆదేశాల మేరకు వరద నష్టం తగ్గించేందుకు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ సూచనలను సమర్పించారు. వాటిని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు వరద నష్టాల నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించి డిసెంబరు 18లోపు సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

గద్వాల ఎమ్మెల్యేగా డికె అరుణ

- ఎన్నికల గెజిట్‌లో ప్రచురించండి
- సిఇఒ వికాస్‌రాజ్‌కు ఇసి లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గద్వాల అసెంబ్లీ నియోజవర్గ ఎమ్మెల్యేగా డికె అరుణ ఎన్నికైనట్లుగా ప్రచురించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి సిఇసి లేఖ రాసింది. హైకోర్టు ఉత్తర్వులను తదుపరి గెజిట్‌లో ప్రచురించాలని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు తీర్పు కాపీని జత చేస్తూ..సిఇఒకు ఇసి అండర్ సెక్రెటరీ సంజయ్ కుమార్ లేఖ రాశారు. ఇసి లేఖపై డికె అరుణ సోమవారం స్పందించారు. ఇసి ఆదేశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే తాను అసెంబ్లీ సెక్రెటరీ కలవబోతున్నట్లు వెల్లడించారు.

అసలేం జరిగిందంటే..?

జోగులాంబ జిల్లా గద్వాల ఎమ్మెల్యేగా బి కృష్ణమోహన్‌రెడ్డి ఎన్నిక చెల్లదని హైకోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. నామినేషన్ సందర్భంగా తప్పుడు వివరాలతో అఫిడవిట్ దాఖలు చేసినందుకు శిక్షగా రూ.2.50 లక్షలు జరిమానా విధించింది. ఖర్చుల కింద పిటిషనర్ నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన డికె అరుణకు రూ.50 వేలు చెల్లించాలని ఆదేశించింది. కృష్ణమోహన్‌రెడ్డి తరువాత అత్యధిక ఓట్లు సాధించిన అరుణను 2018 డిసెంబరు 12 నుంచి ఎమ్మెల్యేగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది.

మీడియా సమావేశంలో కేసు వివరాల వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

జూబ్లీహిల్స్‌లో డ్రగ్స్ పట్టివేత

ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత డ్రగ్స్ విక్రయిస్తుండగా ఇద్దరు వ్యక్తులను రోడ్ నెంబర్ 5లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, జూబ్లీహిల్స్ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. సోమవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో టాస్క్‌ఫోర్స్ కమిషనర్ ఓఎస్‌డి రాధాకృష్ణన్ రావు, ఎసిపి హరిప్రసాద్, ఇన్‌స్పెక్టర్ రవీందర్ ప్రసాద్‌తో కలిసి వెస్ట్ జోన్ డిసిపి జోయల్ డేవిస్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

రాజస్థాన్‌కు చెందిన హోంగార్డు ప్రతాప్‌శర్మ డ్రగ్స్ కొరియర్‌గా వ్యవహరిస్తున్నాడు. పోలీస్ కార్డు ఉండటం వల్ల ఎండిఎంఎ డ్రగ్స్‌ను సునాయాసంగా చెక్ పోస్టులను దాటిస్తూ ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాడు. ఈ క్రమంలో కామారెడ్డికి చెందిన వీరేందర్ డ్రగ్స్ కోసం ప్రతాప్ శర్మకు ఆర్డర్ ఇచ్చాడు. డ్రగ్స్ తీసుకొని హైదరాబాద్ వచ్చిన ప్రతాప్‌శర్మ వీరేందర్‌కు డ్రగ్స్ ఇస్తుండగా అప్పటికే నిఘా పెట్టిన టాస్క్‌ఫోర్స్, జూబ్లీహిల్స్ పోలీసులు ఇద్దరినీ అరెస్టు చేశారు. వారి నుంచి 215 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. రూ.8500, రెండు మొబైల్ ఫోన్స్ సీజ్ చేశారు. నిందితులను రిమాండ్ చేసి తిరిగి పోలీస్ కస్టడీకి తీసుకోనున్నారు. ప్రతాప్ శర్మ ఇంకా ఎంతమందికి సప్లై చేశాడు.. అనే విషయంపై పోలీసు విచారణలో తెలుసుకుంటామని, ఇద్దరి మొబైల్ ఫోన్ డేటాను విశ్లేషిస్తే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉందని డిసిపి తెలిపారు. గతంలో వీరిద్దరిపై మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఒక కేసు కూడా ఉందని.. ఆ కేసులో వీరేంద్ర అరెస్టు కాగా ప్రతాప్ శర్మ పరారీలో ఉన్నట్టుగా తెలిసిందని వివరించారు.

మాజీ డిప్యూటీ సిఎం దామోదరతో ఎమ్మెల్యే తాటికొండ భేటీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామోదర రాజనర్సింహతో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య రహస్యంగా భేటీ అయినట్టు వస్తున్న వార్తలతో రాజకీయ సహచరుల్లో చర్చ మొదలైంది. హన్మకొండ జిల్లా నయీంనగర్‌లోని ప్రెసిడెంట్ దాబాలో మాదిగ ఇంటలెక్చువల్స్ సదస్సు సోమవారం జరిగింది. ఈ సదస్సులో పాల్గొనేందుకు దామోదర రాజనర్సింహతో పాటు తాటికొండ రాజయ్య సైతం హోటల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎదురుపడిన వారిద్దరూ మర్యాదపూర్వకంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం హోటల్‌లో రహస్యంగా రాజనర్సింహతో రాజయ్య సుమారు 45 నిమిషాల పాటు భేటీ అయినట్టు తెలుస్తోంది. ఈ ఫోటోలు వైరల్ కావడంతో ఇప్పటికే స్టేషన్‌ఘన్‌పూర్ టిక్కెట్టు ఆశించి భంగపడ్డ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కాంగ్రెస్‌లోకి వెళుతున్నారనే అనుమానాలు రాజకీయ అనుచరులకు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.

కెసిఆర్ ముమ్మాటికి రైతు ద్రోహి : షర్మిల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కెసిఆర్ ముమ్మాటికి రైతు ద్రోహి అని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షులు వైఎస్ షర్మిల సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అని దొంగమాటలు చెబుతున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ చెబుతున్నట్టు రైతు ప్రభుత్వమే అయితే.. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఎందుకు ఆగటం లేదు? అని ప్రశ్నించారు. అప్పుల్లో ఐదో స్థానం, ఆత్మహత్యల్లో నాలుగో స్థానంలో ఉందని గుర్తుచేశారు.